క్లుప్తంగా

సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా శుభాకాంక్షలు తెలిపారు. ఏ వన్ కన్వెన్షన్ హాలుకు ఆదివారం విచ్చేసిన సీఎం జగన్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలుసుకొని ముస్లిం సంప్రదాయం ప్రకారం సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): వివిధ రంగాలలో ప్రతిభ ఉండి గుర్తించి ఉగాది పర్వదినం సందర్భంగా సర్వేజనాఃసుఖినో భవంతు ఆధ్వర్యంలో ఉగాది విశిష్టప్రతిభా రత్న పురస్కారంతో సత్కరించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాష్టారు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిభావంతులు వారి ప్రతిభను తెలియజేసే సర్టిఫికెట్లు, వివరాలతో ఈ నెల 20వ తేదీలోపు సంస్థ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లో ఉగాది విశిష్ట ప్రతిభారత్న పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల చేతులమీదుగా పురస్కారంతో సత్కరిస్తామని పేర్కొన్నారు. సమాచారం కోసం 96523 47207లో సంప్రదించాలని ఆయన కోరారు.

పేదలకు అన్నదానం



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): క్లే లలితా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగ్‌నగర్ రైతుబజార్ వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు క్లే నాగేశ్వరరావు, క్లే సీతామహాలక్ష్మి పాల్గొని ముందుగా క్లే లలితా విగ్రహానికి నివాళులర్పించారు. ట్రస్ట్ సభ్యులు హరిష్, జస్విన్, దుర్గారావు, మహేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి



మధురానగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికలలో పార్టీ విజయం సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ బందెల దయానందం కోరారు. స్థానిక మధురానగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా క్రిస్టియన్ మైనార్టీలు నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలుత వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వాంబే కాలనీలో రూ.లక్ష చోరీ

పాయకాపురం(విజయవాడరూరల్): వాంబే కాలనీ మెచ బ్లాక్‌కు చెందిన జ్యాన్యవుల విజయలక్ష్మి ఇంట్లో శనివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో రూ.లక్ష నగదు, బంగారపు వస్తువులు దొంగిలించికెళ్లినట్టు నున్న పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు విజయలక్ష్మి శనివారం సాయంత్రం పెళ్లికి వెళుతూ ఇంటికి తలుపులు దగ్గరకు వేసి, బయటగేటు వేసి వెళ్లింది. మరో గంట తర్వాత వచ్చి చూడగా బీరువాలో ఉండాల్సిన రూ.లక్ష, బంగారపు వస్తువులు లేనట్టు పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారని పేర్కొంది. పోలీసులు కుసే నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

గ్యాస్ ధరలను తగ్గించాలి

బస్టాండ్(విజయవాడ పశ్చిమ): పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగర ఆటోకార్మికులు పండిట్ నెహ్రూ బస్టేషన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఒక పక్క పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి ఆటో రంగం కుదేలవుతుంటే మరోపక్క సీఎన్‌జీ గ్యాస్ ధరలను పెంచడం మూలిగే నక్కపై తాటికాయ పడినట్టుగా ప్రభుత్వం తన విధానాలను సాగిస్తోందన్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

ప్రతి హామీని అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఏపీ ప్రణాళికాబోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. స్థానిక 27వ డివిజన్ దుర్గాపురంలో ఆదివారం కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు కె.బలరామ్, రాము, వంశీ, దుర్గారావు, అనిల్ పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో..

30వ డివిజన్ దేవీనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ బీహెచ్ ఎస్‌వీ జానారెడి కేక్ కట్‌చేసి మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు గోపిశెట్టి శ్రీను, కృష్ణ, దుర్గారావు, సీహెచ్ సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు అర్జా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో..

31వ డివిజన్ అంబేడ్కర్ కాలనీలోని కార్పొరేటర్ పెనుమత్స శిరీష వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు చిన్నా, సత్యం, పట్టాభిరామరాజు, రవి, వెంకటేశ్వరరావు, విజయ్ పాల్గొన్నారు

29వ డివిజన్‌లో...

29వ డివిజన్ మధురానగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, కంభం కొండలరావు, అక్బర్, పోలుకొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రస్థానం మహా అద్భుతం : ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ సీపీ ప్రస్థానం దేశచరిత్రలో ఒక మహా అద్భుతమని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అంటేనే ఒక ప్రభంజనం అన్నారు. ప్రజల దీవెనలతో రానున్న 2024 ఎన్నికల్లో కూడా ఉత్తమ ఫలితాలను వైఎస్సార్ సీపీ సాధించితీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానా, నాయకులు ఎండీ హఫీజుల్లా, నందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, చింతా శ్రీను, ఆదిరాల విజయ్ కుమార్, అమిత్, జయలక్ష్మి పాల్గొన్నారు.

వాంబేకాలనీలో..

స్థానిక 60వ డివిజన్ వాంబేకాలనీలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు ముఖ్యఅతిథిగా హాజరై దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులఅర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, నాయకులతో కలిసి కేకు కట్‌చేశారు.

నందమూరినగర్‌లో..

వైఎస్సార్ సీపీ 58వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ పార్టీ జెండాలను ఆవిష్కరించి, నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు కట్‌చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, శర్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

న్యూఆర్ఆర్ పేటలో..

57వ డివిజన్ న్యూరాజరాజేశ్వరీపేటలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవానికి స్థానిక కార్పొరేటర్ ఇసరపు దేవి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం కేకు కట్‌చేసి, స్థానికులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఇసరపు రాజు, మల్లెల చెన్నకేశవరెడ్డి, ఆదినారాయణ, నెల్లి గోవింద్‌నాయుడు, పఠాన్ నజీర్‌ఖాన్, శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి, ప్రేమ్ పాల్గొన్నారు.

అమ్మప్రేమాదరణ సంస్థలో..

60వ డివిజన్ వాంబేకాలనీలోని అమ్మప్రేమ ఆదరణ సేవాసంస్థలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాస్, నాయకులు కిషోర్, దుర్గారావు, రామిరెడ్డి, హరి, కె.ఫణి, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాయకాపురంలో..

పాయకాపురం(విజయవాడరూరల్): పాయకాపురం ప్రాంతంలోని నాలుగు డివిజన్లలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 64వ డివిజన్ కండ్రికలో ఏపీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ, డివిజన్ పార్టీ కన్వీనర్ ఎస్‌కే ఇస్మాయిల్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు జె.శివశంకర్, నాయకులు యర్రగొర్ల శ్రీరాములు, దేవిరెడ్డి సంజీవరెడ్డి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. 63వ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పసుపులేటి యేసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు గణేష్, రవి, కృష్ణ పాల్గొన్నారు. 61వ డివిజన్ శాంతినగర్లో కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రావ్ పాల్గొన్నారు. 62వ డివిజన్ మూడు బొమ్మల సెంటర్లో జరిగిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో కార్పొరేటర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

24వ డివిజన్‌లో..

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం 24వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. సీతారామపురం కడియాల వారివీధిలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ కుక్కల అనిత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్‌కట్‌చేశారు.నాయకులు కాజ శంకర్, బేతపూడి భాను, కొమ్ము చంటి, ఓబిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మోహనరావు, కుక్కల రమేష్ పాల్గొన్నారు.

25వ డివిజన్‌లో..

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): 25వ డివిజన్ పరిధిలోని కొత్త వంతెన సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించా. 25వ డివిజన్ కార్పొరేటర్ బంకా శకుంతల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్థన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మహానేత వైఎస్సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ సెక్రెటరీ అబ్దుల్ నజీర్, అలి అన్సారీ, మారుతి, చిన బాబు, రవి, నాగేశ్వరరెడ్డి, విజయ లక్ష్మణ, అబ్బాస్, సుబ్బారావు, రామకృష్ణ, సంతోసమ్మ, కరీముల్లా, దుర్గారావు పాల్గొన్నారు.

అయోధ్యనగర్‌లో..

మధురానగర్(విజయవాడసెంట్రల్): 32వ డివిజన్ అయోధ్యనగర్‌లో జరిగిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో కో-ఆప్షన్ సభ్యురాలు గుండే సుభాషిణి పాల్గొని జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జీ సుందర్‌పాల్, పేరం త్రివేణి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

26వ డివిజన్‌లో..

26వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పార్టీ జెండాను ఆ పార్టీ డివిజన్ ఇన్‌చార్జి అంగిరేకుల నాగేశ్వరరావు ఎగుర వేశారు. పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు.

28వ డివిజన్‌లో..

28వ డివిజన్‌లో జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి కనపర్తి కొండా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

33వ డివిజన్‌లో..

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): స్థానిక సత్యనారాయణపురంలోని శివాజీకేఫ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ శర్వాణిమూర్తి పాల్గొన్నారు. పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొల్లూరు రామకృష్ణ, నాదేండ్ల శంకర్, గోపాలకృష్ణ, చాంద్‌శర్మ పాల్గొన్నారు.



కండ్రికలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు



వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, నాయకులు



స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నాయకులు



కేకు కట్‌చేస్తున్న డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ



కేకు కట్‌చేస్తున్న కార్పొరేటర్ దేవి



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న తోట శ్రీనివాస్



కేక్‌కట్ చేసి పళ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ అనిత



కొత్త వంతెన సెంటర్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో..

మధురానగర్(విజయవాడసెంట్రల్): వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సత్యనారాయణపురం ట్రేడ్‌యూనియన్ కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్‌చేసి మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సాంబశివరావు, జోనల్ అధ్యక్షుడు వెంకట అప్పారెడ్డి, 61 వ డివిజన్ అధ్యక్షులు బల్లం కిషోర్, నాయకులు కమ్మిలి రత్నకుమార్, ఓ దుర్గారావు, కేవీవీ ప్రసాద్, నగర మహిళా నాయకురాలు లఖంరాజు సునీత, ధనలక్ష్మి, బి.ప్రసన్న సామంతపూడి చిన్నా, మైనార్టీ నాయకులు ఎస్‌కే మహరాజ్, ఎం శంకర్ రెడ్డి, ఎం నాగ సతీష్, పి రాజేష్, పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి



ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శర్వాణిమూర్తి



29వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంవద్ద ఆవిర్భావ దినోత్సవం



అంబేద్కర్‌కాలనీలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శిరీష



30వ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం

భగవద్గీతపై అవగాహన కల్పించాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మానసిక వికాసానికి మరింత బాటలు వేసేందుకు కర్తవ్య దీక్షను గుర్తు చేసే భగవద్గీతపై అవగాహన పెంచాలని గోవిందనామ ప్రచార సంఘం అధ్యక్షుడు మధుసూదన స్వామి అన్నారు. బందరు రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో భగవద్గీత జ్ఞాన బోధ శిక్షణ తరగతులు ఆదివారం జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భగవద్గీత ఏ ఒక్క మతానికి చెందిన గ్రంథంగా భావించకూడదన్నారు. కులమతాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలకు మానవ జీవన ధర్మాన్ని బోధిస్తుందన్నారు. జీవితంలో ఎలా నడుచుకోవాలో తెలిపే మార్గదర్శక గ్రంథమని పేర్కొన్నారు. గ్రంథాలయంలో భగవద్గీత శిక్షణ పొందుతున్న చిన్నారులకు బెంగళూరుకు చెందిన గీతా ప్రచారకులు కర్పూరం తిరుపతిరావు, రాహుల్, నివేదితలు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె రమాదేవి, సిబ్బంది పీవీవీ ఫణిబాబు, గోపాలరావు, జి.ఝాన్సీ, దుర్గాంబ, గీతా బోధకురాలు సునీత పాల్గొన్నారు.



గీత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

75 మందికి కృత్రిమ అవయవాల పంపిణీ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం బందరు లాకుల సమీపంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో సుధీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడి కాళ్లు చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ కాళ్లు, చేతులు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని 75 మందికి కృత్రిమ అవయవాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సేవలకు తోడు సుదీక్షణ్ ఫౌండేషన్ లాంటి సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వ్యవస్థాపకురాలు చిగురుపాటి విమల, కోస్టల్ బ్యాంక్ అధికారులు మదన్ మోహన్, రామకృష్ణ, అట్లూరి విజయలక్ష్మి ప్యూర్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శాంతి శ్రీ పాల్గొన్నారు.



కృత్రిమ అవయవాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మానసిక శాస్త్ర నిపుణులు కార్టూనిస్ట్‌లు

విజయవాడ కల్చరల్: మానసిక శాస్త్ర నిపుణులు కార్టూనిస్ట్‌లని సీనియర్ పాత్రికుడు ఘంటా విజయకుమార్ అన్నారు. మల్లెతీగ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో ఘంటా ఇందిర స్మారక జాతీయ స్థాయి కార్టూన్ ఫలితాల ప్రకటన కార్యక్రమాన్ని కృష్ణానదీ తీరంలో ఆదివారం ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ కార్టూన్లు సామాజిక చైతన్యకలిగించి సామాజిక ప్రయోజనం కలిగించాలని సూచించారు. మల్లెతీగ సాహిత్య పత్రిక సంపాదకులు కలిమిశ్రీ ఉభయ రాష్ట్రాలలోని ప్రముఖ కార్టూనిస్ట్‌లు పోటీలో పాల్గొన్నారని తెలిపారు. ఉత్తమ కార్టూనిస్ట్ బొమ్మన్‌కు రూ.10 వేల నగదు బహుమతి సత్కారం, ఐదువందల నగదు బహుమతి పొందిన కార్టూన్ల విజేతలు, వల్లూరి కృష్ణ, ప్రసిద్ధ, హైదరాబాద్, చిదంబరం, ఆదినారాయణ, నాగిశెట్టి, మురళీధర్ విజయవాడ, జెన్నా విశాఖపట్టం, భూపతి కరీంనగర్, గోపాల కృష్ణ పెనుగొండ, డీ శంకర్ కోరుట్ల, ఎస్ శేషయ్య తిరుపతి, పైడి శ్రీనివాస్ వరంగల్, వినోద్ సఖిరేటిపల్లి, కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కే సంపత్, చొప్పా రాఘవేంద్ర ప్రసాద్, కుర్రా సురేష్‌బాబు, ఎజీ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.



విజేతల వివరాలు తెలియజేస్తున్న నిర్వాహకులు విజయకుమార్, రాఘవేంద్రరావు

మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

పెనమలూరు: మహిళను వేదిస్తున్న వ్యక్తిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం కానూరు సనత్‌నగర్‌కు చెందిన ఎండీ ఆశ గత కొద్దికాలం క్రితం ఫైనాన్స్ కంపెనీలో అప్పు తీసుకుంది. అప్పు కొంత చెల్లించగా కొంత బాకీపడింది. అయితే ఫైనాన్స్ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగి నీరజ్ తరచుగా ఆశకు ఫోన్ చేసి వేదించటమే కాకుండా అసభ్యంగా మెసేజ్‌లు పెడుతూ ప్రవర్తించసాగాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు.

వరకట్నం వేధింపుల కేసు

పెనమలూరు: వరకట్నం కోసం వేధిస్తున్న అత్తింటివారిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసుల కథనం ప్రకారం తాడిగడప కాలువ కట్టకు చెందిన జుజ్జువరపు కావ్య రెండేళ్ల క్రితం అదే ప్రాంతానికి చెందిన అనిల్‌ను కట్నకానుకలు ఇచ్చి వివాహం చేసుకుంది. అనిల్ కారు డ్రైవర్‌గా పని చేస్తాడు. కాగా ఇచ్చిన కట్నం చాలలేదని అదనపు కట్నం తీసుకురమ్మని భర్తతో పాటు ఆడపడుచు మంజు, ఆమె భర్త నాగార్జున, మామ ప్రభాకరరావులు వేధిస్తుండంటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘటనపై పోలీసులు అత్తింటివారిపై వరకట్నం వేధింపుల కేసు నమోదు చేశారు.

మహిళల విజయాన్ని స్వాగతించాలి

ఏపీ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పుణ్యశీల

విజయవాడ కల్చరల్: మహిళల విజయాన్ని స్వాగతించాలని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ పుణ్యశీల రాజ్‌కుమార్ అన్నారు. డ్రీమ్ ఆడియో ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదికమీద ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముగింపు వేడుకలు, మహిళలకు స్వరాంజలి, సప్తస్వరాలు పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పుణ్యశీల మాట్లాడుతూ సమాజ పురోభివృద్ధిలో మహిళల పాత్ర చిరస్మరణీయమైనదని తెలిపారు. ప్రభుత్వం మహిళా సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను చేస్తోందని వారికోసం చిత్త శుద్ధితో పనిచేస్తునట్లు తెలిపారు. బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పరచూరి విజయలక్ష్మి, జ్యోతిష్యశాస్త్రవేత్త ప్రసూనా రామన్, కొప్పరపు ఉమాబలరాం, వడ్డాది కామేశ్వరి ప్రసంగించారు. చావా నరసింహారావు పర్యవేక్షలో సుధారాణి, భారతి, విష్ణుప్రియ, రూపాశ్రీ, అమలారాణి, సింధూ తదితరులు పలు చిత్ర గీతాలను ఆలపించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గాయనీమణులను నిర్వాహకులు సత్కరించారు.



మహిళలను సత్కరిస్తున్న పుణ్యశీల, విజయలక్ష్మి, ప్రసూనా రామన్

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాయకాపురం(విజయవాడరూరల్): ఫ్యాన్‌కు ఉరేసుకుని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చందా మహాలక్ష్మి(21) శనివారం రాత్రి మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు ప్రగతినగర్‌కు చెందిన ఫిర్యాది పొట్నూరి రాజా కుమార్తెకు మంగళగిరికి చెందిన చందా వినోద్ కుమార్‌కు మూడున్నర సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మహాలక్ష్మి రెండో బిడ్డను ప్రసవించి ఐదు నెలలుగా ప్రగతి నగర్లోని పుట్టింటి వద్ద ఉంటోంది. వినోద్‌కుమార్ తన కొడుకును రోజూ మంగళగిరి తీసుకెళ్లి, తీసుకొస్తూవుండగా భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ విషయంలో భర్త తన మాటను లెక్కచేయడంలేదని ఈ నెల 10వ తేదీన మహాలక్ష్మి ఇంట్లోనే ఫ్యానుకు చీరతో ఉరేసుకుంది. చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చగా శనివారం రాత్రి ఆమె చనిపోయింది. మృతురాలి తండ్రి రాజా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నార్త్ తహసీల్దారు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో శవ పంచనామ చేశారు.

అందుబాటులోకి ఉచిత కన్సల్టేషన్ సర్వీస్ కార్డ్స్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పేదలకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను అందించేందుకు హరివిల్లు ఫౌండేషన్ ప్రత్యేక గుర్తింపు కార్డును అందుబాటులోకి తెచ్చింది. ఆదివారం గవర్నర్‌పేటలోని ఐఎంఏ హాల్లో హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫ్రీ కన్సల్టేషన్ సర్వీస్ కార్డును డాక్టర్ సమరం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరివిల్లు ఫౌండేషన్ పేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు రూపొందించిన కార్డు ఎంతో ఉపయోగమన్నారు. అనంతరం హరివిల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కార్యదర్శి ఎం.వి.శరత్‌కుమార్ మాట్లాడుతూ నేడు వైద్యం ఖరీదైనదిగా మారిపోయిందన్నారు. ఆ క్రమంలో పేదలకు వైద్య సాయం అందించాలని ఉద్దేశంతో హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ కన్సల్టేషన్ సర్వీస్ కార్డ్ అందిస్తున్నట్లు తెలిపారు.



ఉచిత కన్సల్టేషన్ కార్డును ఆవిష్కరించిన డాక్టర్ జి.సమరం